విజయానికి దగ్గరి దారులు లేవు

- అడోబ్ సీఈవో శంతను నారాయణ్
- గౌరవ డాక్టరేట్ అందించిన ఓయూ
- ఘనంగా వర్సిటీ 83వ స్నాతకోత్సవం

అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్ అందజేస్తున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 31: విజయానికి ఎలాంటి దగ్గరి దారులు ఉండబోవని, శ్రమ, పట్టుదల ద్వారానే విజయతీరాలకు చేరుకోవాలని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవం మంగళవారం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. దీనికి ప్రత్యేక అతిథిగా హాజరైన శంతను నారాయణ్‌కు యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓయూతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉన్నదని తెలిపారు. ఇక్కడ చదువుకొని ప్రపంచ అగ్రగామి సంస్థకు నాయకత్వం వహించడం ఆనందంగా ఉందని చెప్పారు. పతి ఒక్కరూ కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించినపుడే అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి సందర్భంలోనూ ఆత్మస్థైర్యం కోల్పోకూడదని హితవు పలికారు. యూనివర్సిటీ చరిత్రలో తొలిసారిగా 1,024 మంది ప్రముఖులు పీహెచ్‌డీ పట్టాలు పొందారు. ఓయూ పూర్వ విద్యార్థి శంతను నారాయణ్‌కు గవర్నర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఓయూ పరిధిలోని ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 58 మందికి బంగారు పతకాలు అందించారు. శంతను నారాయణ్ తన చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు, వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, డీన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెదక్ వాసికి యంగ్ ప్రొఫెషనల్ అవార్డు

నిర్మాణ రంగంలో విశేష ప్రతిభ చాటిన శరత్ చంద్రారెడ్డి

అమెరికాలో యంగ్ ప్రొఫెషనల్ అవార్డు అందుకుంటున్న శరత్‌చంద్రారెడ్డి

మెదక్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ) : అమెరికాలోని నిర్మాణ రంగంలో విశేష ప్రతిభ చాటిన మెదక్ జిల్లా వాసి శరత్ చంద్రారెడ్డికి యంగ్ ప్రొఫెషనల్ అవార్డు దక్కింది. శరత్‌చంద్రారెడ్డి చిన్నశంకరం పేట మండలం దరిపల్లి గ్రామానికి చెందినవారు. అమెరికా వాషింగ్టన్ డీసీలో కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా (సీఎంఏఏ) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశ్రామికవేత్తల సమక్షంలో ఆయన అవార్డు అందుకొన్నారు. ప్రస్తుతం శరత్‌చంద్రారెడ్డి కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజర్ హోదాలో ఉన్నారు. ఇతను హూస్టన్‌తోపాటు అనేక నగరాల్లో డైనేజీలు, హైవేలు, పార్కులు, వాటర్, వేస్ట్ వాటర్ ప్రాజెక్టుల నిర్మాణానికి సారథ్యం వహించారు. ఈ అవార్డు రావడానికి మద్దతుగా నిలిచిన అర్జూర గ్రూప్ సభ్యులకు, కుటుంబీకులకు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యూనిఫారాల కుట్టుగూళ్లు 24.25 కోట్లు మంజూరు

ఎస్ఎంసీ ఖాతాలకు నిధుల బదిలీ • డీఈవోలకు విద్యాశాఖ ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని సర్కారు బడుల్లో విద్యార్థులకు అందించే ఉచిత యూనిఫారాల కుట్టుకూలీ చార్జీలు మంజూరయ్యాయి. 24 లక్షల మంది విద్యార్థుల కుట్టుకూలీ చార్జీలుగా రూ. 24.25 కోట్లను పాఠశాల విద్యాశాఖ మంజూరు చేసింది. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా యూనిఫారాలు సమకూరుస్తున్న విషయం తెలిసిందే. 2023- 24 విద్యాసంవత్సరానికి 24,25,812 మంది విద్యార్థులకు రెండు జతలా యూనిఫారాలు సమకూర్చింది. ఒక్కో విద్యార్థికి కుట్టుకూలీ చార్జీలుగా రూ.100 కేటాయించగా, మొత్తం రూ. 24,25,81,200 నిధులు మంజూరు చేశారు. ఎస్సీ కాంపోనెంట్ కింద రూ. 5.82 కోట్లు, ఎస్టీ కాంపోనెంట్ రూ. 3.39కోట్లు, జనరల్ కాంపోనెంట్ రూ. 15.04కోట్ల చొప్పున మొత్తం రూ. 24.25 కోట్లను జిల్లా విద్యాశాఖ అధికారులకు (డీఈవో) మంజూరుచేశారు. ఈ నిధులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఖాతాలకు బదిలీ చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన డీఈవోలకు సూచించారు.

డీఎస్సీ దరఖాస్తుల సవరణకు చాన్స్

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ) : టీచర్ ఉద్యోగాల నియామక పరీక్ష డీఎస్సీ దరఖాస్తుల్లో దొర్లిన తప్పుల సవరణకు పాఠశాల విద్యాశాఖ అవకాశం కల్పించింది. బుధవారం ఆయా అభ్యర్థులు https //schooledu.telangana.gov. in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన అభ్యర్థులకు సూచించారు. రాష్ట్రంలో 5,089 టీచర్ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ ఈ ఏడాది సెప్టెంబర్ 6న నోటిఫికేషన్ జారీచేయగా, 1.77 లక్షల దరఖాస్తులొచ్చాయి.

30 వరకు నర్సింగ్ అడ్మిషన్ల గడువు

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): నర్సింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల గడువును ఈ నెల 30 వరకు పొడిగిస్తున్నట్టు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్సీ) తెలిపింది. ఏఎన్ఎం, జీఎన్ఎం, ఈఎస్సీ నర్సింగ్, పీబీబీఎస్సీ, ఎమ్మెస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ డిప్లొమా, ఎన్‌పీసీసీ కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం గడువు ముగిసింది. అనేక రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు గడువు పెంచామని ఐఎన్సీ వెల్లడించింది.

నవంబర్ 3న బ్రహ్మాండమైన విడుదల

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | తారకరామ - ఎల్‌బినగర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట | లక్ష్మీనరసింహ - మియాపూర్ | తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | టివోలి - సికింద్రాబాద్ | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ఐకాన్ - హైటెక్ సిటీ | ఐ.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎంఆర్ - మౌలాలి | పివిఆర్ - మూసారంబాగ్ | ATRIUM మాల్ -గచ్చిబౌలి | ఎం.పి.మాల్ - కాచిగూడ | ప్లాటినమ్ - అమీర్‌పేట | ఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఆర్.కె - బంజారాహిల్స్ | ఎప్ఎ2 ఎ/సి - మల్లాపూర్ | పత్వనెక్లిఫ్ మాల్ - కవాడిగూడ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంజీర మాల్ - కూకట్‌పల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట | ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | CCPL - మల్కాజ్‌గిరి | ఎంజెఆర్ - నారపల్లి | ప్లాటినమ్ - గచ్చిబౌలి | ఫోరంమాల్ - కూకట్‌పల్లి | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | జిపిఆర్ - కూకట్‌పల్లి | శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ | గలేరియా - పంజాగుట్ట | మంత్రామాల్ - అత్తాపూర్ | ఐమాక్స్ - బంజారాహిల్స్ | ఏషియన్‌రాఖిక - కాప్రా | షా కాంప్లెక్స్ - చింతల్ | పివిఆర్ - ఎర్రమంజిల్ | సుధ - శాలిబండ | పివిఆర్ - మూసారంబాగ్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | పివీ ప్లేయర్ - ఉప్పల్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి | పివిఆర్ - ప్రైమ్ - గచ్చిబౌలి | పివీప్లానెట్ - కొంపల్లి | పివిఆర్‌యస్2 - వరంగల్ | ప్రతిమ - కరీంనగర్ | తిరందాజ్ ఎ/సి - కరీంనగర్ | పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్ | శ్రీదేవిమాల్ - హన్మకొండ | గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | తిరుమల సినిమాస్ ఎ/సి - మహబూబ్‌నగర్ | తిరుమల - సూర్యాపేట | ముక్త శ్రీనివాస - కరీంనగర్ | పివిఆర్ వేణు - నిజామాబాద్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

నవంబర్ 3న బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్, అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రామకృష్ణ 35 ఎంఎం - అబిడ్స్, తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ఎంఆర్ - మౌలాలి | పివిఆర్ - మూసారంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఎంబి ఎ/సి - గచ్చిబౌలి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | మంజీర మాల్ - కూకట్‌పల్లి | పత్వనెక్లిఫ్ మాల్ - కవాడిగూడ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట | ఎంజెఆర్ - నారపల్లి | పివిఆర్ - ప్రైమ్ - గచ్చిబౌలి | CCPL - మల్కాజ్‌గిరి | ప్లాటినమ్ - అమీర్‌పేట | శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ | పివిఆర్ - ఐకాన్ - హైటెక్ సిటీ | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ | ఏషియన్‌రాఖిక - కాప్రా | పివిఆర్ - ఎర్రమంజిల్ | పివిఆర్ - ఐనాక్స్ - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్ | పివీ ప్లేయర్ - ఉప్పల్ | పివిఆర్ - ఐకాన్ - హైటెక్ సిటీ | సుధ - శాలిబండ | ప్లాటినమ్ - గచ్చిబౌలి | పివీప్లానెట్ - కొంపల్లి | పివిఆర్ - ప్రైమ్ - గచ్చిబౌలి | ఐనాక్స్ - బంజారాహిల్స్ | పివిఆర్ - ఎర్రమంజిల్ | పివిఆర్ - మూసారంబాగ్ | ఐ.ఎస్.ఎమ్ - మదీనాగూడ | పివిఆర్ - ఐకాన్ - హైటెక్ సిటీ | పత్వనెక్లిఫ్ - కవాడిగూడ | పివిఆర్ - ఐనాక్స్ - బంజారాహిల్స్ | పివిఆర్ - ATRIUM - గచ్చిబౌలి | పివిఆర్ - ఎప్ఎ2 - మల్లాపూర్ | పివిఆర్ - ఎప్ఎ2 ఎ/సి - మల్లాపూర్ | పివిఆర్ - ఐనాక్స్ - బంజారాహిల్స్ | పివిఆర్ - ATRIUM - గచ్చిబౌలి | పివిఆర్ - ఎప్ఎ2 - మల్లాపూర్ | పివిఆర్ - ఐనాక్స్ - బంజారాహిల్స్ | పివిఆర్ - ఎప్ఎ2 ఎ/సి - మల్లాపూర్ | పివిఆర్ - ఐనాక్స్ - బంజారాహిల్స్